

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,3 ఫిబ్రవరి 2026
8 పేజీలు

# జాతరతో కిక్కిరిసిన జనం

- పడమర వీధి గంగానమ్మను సాగానంపారు
- వేషాదారులు ప్రత్యేక ఆకర్షణ - చిన్నారులకు పూనకాలు
- జనంతో నిండిన ఏలూరు - యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే చంటి







**ఏలూరు,సూర్య ప్రతినిధి** : ఏలూరులో పడమర వీధి గంగానమ్మ జాతర చివరి రోజుయిన సోమవారం కొర్ల బండి ఊరేగింపులో వేలాది మంది పాల్గొన్నారు.నగరం జనసంద్రమైంది.పడమర వీధి నుంచి నగర ప్రధాన వీధుల మీదుగా కొర్ల బండి సాగుతుండగా వేలమంది మిద్దెల మీద నుంచి రోడ్డు కిరువైపులా నిలబడి మరి వీక్షించారు.ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ నూర్జహాన్ పెదబాబుదంపతులు,ఈడా చైర్మన్ శివ ప్రసాద్,ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిప్యూటీ మేయర్ వెంకటరత్నం తదితరులు సోమవారంఉదయంపడమర వీధిలో కొర్ల బండి ఊరేగింపు ప్రారంభించారు. కొర్ల బండికి పూజలు నిర్వహించిన అనంతరం భారీగా ఊరేగింపు ప్రారంభమైంది.ఈ మహా ఊరేగింపులో ఎటు చూసినా జనమే. ఒకరి కాదు, ఇద్దరు కాదు వేలమంది గంటలు తరబడి అన్ని ప్రధాన కూడళ్ళు వద్ద నిలబడి కొర్ల బండి వచ్చేంతవరకు ఓపికగా వేచి ఉన్నారు.పడమర వీధి నుంచి రాత్రి పొద్దుపోయేంతవరకు కొనసాగిన ఊరేగింపులో వేలాదిమందిఉత్సాహంగా పాల్గొన్నారు.పడమర వీధి, బిర్లా సెంటర్,మెయిన్ బజార్, జూట్ మిల్లు సెంటర్ మీదుగా జాతర యాత్ర సాగినప్పుడు వీధులన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. కుర్రకారు నృత్యలు చేశారు చేశారు. మహిళలు, పిల్లలు జాతర యాత్ర సాగుతున్న తీరును గమనించేందుకు ఎక్కువగా ఆసక్తి ప్రదర్శించారు. కొర్ల బండికి ఎదురేయి భక్తిని చాటుకున్నారు.

**- ఆకట్టుకున్న విచిత్ర వేషదారులు** -మహా ఊరేగింపులో విచిత్ర వేష దారులు ఎక్కువగా ఆకర్షించారు. కొర్లబండి ముందు పెద్ద సంఖ్యలో వివిధ వేషాలు ధరించిన వారంతా

- తరువాయి 2లో..

## టిడిపి రాష్ట్ర కమిటీపైనే
# ఆశలు!

- పదవుల కోసం ఎందరో ఎదురుచూపులు ?

**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో** : తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం రాష్ట్ర కమిటీని ఎప్పుడు ప్రకటిస్తుందా? అని పలువురు ఎదురుచూస్తున్నారు. జిల్లాకమిటీలో స్థానం దక్కనివారు, పార్టీకి సుదీర్ఘకాలం నుండి పార్టీకి సేవలు అందిస్తున్న వారు రాష్ట్ర కమిటీ లోనైనా స్థానం దక్కుతుందా? లేదా?అనే మీమాంసలో ఉన్నారు. ప్రభుత్వ పదవులు ఇప్పటికే దాదాపుగా పూర్తయ్యాయి.అందులో కూటమి పార్టీలైన జనసేన, బిజెపికి కొన్ని స్థానాలు దక్కగా,ఇంకా అటు ప్రభుత్వంలో గాని, ఇటు పార్టీలోగాని ఏపదవీ రానివారు రాష్ట్ర కమిటీ పైనే ఆశలు పెట్టుకున్నారు. అయితే రెండుసార్లుకు మించి పదవులు చేపట్టని వారికి మాత్రమే ఈసారి పార్టీలో గాని, ప్రభుత్వంలో గాని పదవులు లభిస్తాయని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువనేత నారా లోకేష్ ఇప్పటికే స్పష్టం చేశారు. గత రాష్ట్ర కమిటీలో అక్కడక్కడ భిన్న వైఖరులు ఏర్పడ్డాయి. ఒకే మండలం నుండి ఇద్దరు

- తరువాయి 2లో..

## భూహక్కుల పరిరక్షణకు
# రాజముద్రతో పాస్ పుస్తకాలు

- పట్టాదారు పుస్తకాల పంపిణీతో రైతుల్లో ఆనందం : మంత్రి పార్థసారథి



**ముసునూరు,మేజర్‌న్యూస్** : ముసునూరు మండలం కొర్లగుంట గ్రామ సచివాలయ ప్రాంగణంలోసోమవారంమీభూమి-మీహక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొని,రైతులకుపట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథిమాట్లాడుతూ ఏపిలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని, రైతులు, ప్రజలు అంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భూములు రీసర్వే పూర్తిఅయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.కొత్త పాసు

- తరువాయి 2లో..

# 2047 వికాసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

- విశాఖకు 'సిటీ ఎకనామిక్ రీజియన్' హోదా
- ఐదేళ్లలో రూ.5వేల కోట్లు
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడి

**న్యూఢిల్లీ/భీమవరం,మేజర్‌న్యూస్:** 2047నాటికి'వికాసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడమే ధ్యేయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి వృద్ధికి ఈ బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన నివాసంలో రాజమండ్రి



ఎంపీ,మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్,రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణతో కలసి విలేకరుల సమావేశంలో నిర్వహించారు.

- తరువాయి 2లో..

# 59 మందికి రూ.24.65 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు

- అందజేసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో పేదలు, మధ్య తరగతి వర్గాల పట్ల కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని,అందుకు నిదర్శనం వారం వారం క్రమం తప్పకుండా లక్షలాది రూపాయలు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయమేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు.పాలకొల్లులోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద పాలకొల్లు నియోజకవర్గంలో 59 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి24.65లక్షల చెక్కులను, సీఎం చంద్రబాబు ఫోటోను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని

- తరువాయి 2లో..

# జాతరతో కిక్కిరిసిన జనం

మొదటిపేజి తరువాయి

ముందు సాగుతున్నప్పుడు వీధుల్లో అనేకమంది వీరితో సెల్ఫీలు దిగారు. అమ్మవారి రూపంతో వేషధారులు కథం తొక్కారు, అందర్నీ ఆకర్షించారు. వెంకటేశ్వర స్వామి వేషదారులు పలుచోట్ల భక్తులను ఆకట్టుకున్నారు. ప్రధాన విధులు లలో అనేకమంది భక్తులకు త్రాగునీరు, ప్రసాదం పంపిణీ చేసారు.కొంతమంది చిన్నారులు పూనకం వచ్చినట్లు ఊగి పోయారు. కనీ విని ఎరుగని రీతిలో జాతర యాత్ర సాగుతుండగా మహిళలు సైతం ముందుకు చొచ్చుకు వచ్చారు. పోలీసులు వీరిని కట్టడి చేసేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. డప్పు శబ్దాలతో పుర వీధులు మారుమోగాయి. జాతర ఊరేగింపు కొనసాగుతుండగా, కొర్ల బండి ఏ ప్రాంతానికి,ఏ సమయంలో చేరుకుంటుందో సమాచారం అడిగి తెలుసుకునేందుకు అత్యధికలు ప్రాధాన్యత ఇచ్చారు. కొర్ల బండి ఊరేగింపును తిలకించేందుకు ఒక ఏలూరు నగరవాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేల మంది తరలించారు. టపాసులు పేలుస్తూ జాతర ఊరేగింపును రక్తికట్టించారు. ప్రతి ప్రధాన కూడలి లోను 5 వేల మందికి తగ్గ కుండా గుమిగుడారు. ఇంకోవైపు మద్యం సేవించిన యువత ఊరేగింపులో హడావిడి చేశారు. పోలీసులు వీరిని ఎక్కడికికక్కడ కట్టడి చేశారు. ఊరేగింపు శాంతియుతంగా ముందు సాగేలా పోలీసులు విరామం లేకుండా కష్టపడ్డారు. జాతర యాత్ర కొనసాగుతున్నంతసేపు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఒకవైపు భక్తులనుకట్టడి చేస్తూ, ఇంకోవైపు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ వచ్చారు. జాతర సాగే మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**– నగరంలో ట్రాఫిక్ –** పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా ఏలూరు నగరం జన సంద్రమయింది. ఏక్కడ చూసిన జనంతో వీధులు కిక్కిరిసి కనిపించేయి. సోమవారం సాయంత్రం కొర్ల బండి జూట్ మిల్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వైపు సాగుతుండగా ట్రాఫిక్ ను పూర్తిగా మళ్లించారు. దీంతో ఆర్.ఆర్ పేట వాహనాలతో నిండిపోయింది. పవర్ పేట వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ఎక్కడికి కక్కడ డ్రోన్ కెమెరాల సాయంతో క్రమబద్దీకరించారు. జాతర సాగుతున్న మార్గంలో డ్రోన్లు ఉపయోగించారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత కొర్ల బండి ఏలూరు శివారుకు చేరుకుంది.

# టిడిపి రాష్ట్ర కమిటీపైనే ఆశలు!

మొదటిపేజి తరువాయి

రాష్ట్ర కార్యదర్సులను నియమించారు. అక్కడ కొంతకాలం సజావుగానే ఉన్నా ఆ తరువాత నుండి ఇప్పటివరకు వర్గ పోరు జరుగుతూనే ఉంది. ఒకే కార్యక్రమాన్ని, ఒకే రోజు ఇద్దరు నాయకులు చేసిన దాఖలాలు ఉన్నాయి. కాగా ఇప్పుడు దాదాపుగా రాష్ట్ర నూతన కార్యవర్గం కసరత్తు తుది దశకు చేరినట్లు సమాచారం. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పార్టీ కూర్పు పై సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. డిసెంబర్ 29నే కమిటీని ప్రకటిస్తారు అని వార్తలు వచ్చాయి. కానీ వాయిదా పడింది. తమకు ఈసారైనా పదవులు దక్కక పోతాయా ? అని ఎస్సీ, ఎస్టీ, బీసీనేతలు, పార్టీ ఆవిర్భావం నుండి సేవలు అందిస్తున్న వారు, ఇతర పార్టీల నుండి చేరి నిరంతరం కార్యక్రమాల్లో నిమగ్నం అవుతున్న వారు, గత కార్యవర్గంలో పదవులు పొందిన వారు కూడా రాష్ట్ర కమిటీ పైనే ఆశలు పెట్టుకున్నారు. ఈ పరిస్థితులలో వారి ఆశలు నెరవేరతాయా?ఒక వేళరాష్ట్ర కమిటీలో స్థానం లభించని వారికి ప్రభుత్వ పదవులు ఇంకా ఏమైనా మిగిలినవి దక్కుతాయా?రాష్ట్ర కార్యవర్గం ఎప్పుడు ప్రకటిస్తారు? అనే విషయాల కోసం వేచి చూడాల్సిందే!

# 59 మందికి రూ.24.65 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు

మొదటిపేజి తరువాయి

తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలోముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్కపాలకొల్లు నియోజకవర్గంలోనే 20నెలల కూటమి ప్రభుత్వంలోపదికోట్లుకు పైగా సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు.రాష్టంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

## – ఆర్డీవో శ్రీకర్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రైతులకు ఇబ్బందులు లేకుండా భూమి వివరాలన్నీ పొందుపరిచి తాజాగా పాసుబుక్కుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని నార్కెడిమిల్లి గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పాసు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పాస్ పుస్తకాల్లో తప్పిదాలు ఏమైనా ఉంటే సంబ ంధిత మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. పాసుబుక్కులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తెరిస్తే భూమి యొక్క సమగ్ర వివరాలు అన్నీ తెలుస్తా యన్నారు. ఈ విధానం రైతులకు ఎంతగానో తోడ్పాటు అందిస్తు ందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.డి. రామచంద్రమూర్తి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం. భాను, నార్కెడిమిల్లి మాజీ సర్పంచ్ మద్దిశీశెట్టి సత్యనారాయణ, రైతులు, రెవెన్యూ అధికారి ఉదయ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా తాళ్లూరి రాణి



**ఏలూరు,మేజర్న్యూస్:** జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా నియమితులైనట్లు ఏలూరుకు చెందిన తాళ్లూరిరాణి ఒకప్రకటన లో తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని, బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్.విక్రమ్‌కిషోర్‌ని మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు,దళితులసమస్యలనుకలెక్టర్ దృష్టికి, కమిటీ దృష్టికి తీసుకెళ్తానని తాళ్లూరి రాణి పేర్కొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధి ధ్యేయం

**– మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామాల సమగ్రాభివృద్ధి ద్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు అన్నారు. సోమవారం బొబ్బర్లంక రాజవరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఏకరువు పెట్టారు.

అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్రాగునీరు, రహదారుల అభివృద్ధి, డ్రైన్ నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఇందుకోసం మండలవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్లపూడి భాస్కర రావు, జల్లి కామేశ్వరరావు, నరాలశెట్టి వెంకన్న, చిటికెన సత్యనారాయణ,తోటరజిని, జాన వీరాంజనేయులు, గూడెల్ల నాగేంద్ర, కూటమి నాయకులు ఉన్నారు.

# కానూరు నడిపల్లికోట రోడ్డును పరిశీలించిన మంత్రి దుర్గేష్

**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలో నాబార్డ్ నిధులు రూ 1 కోటి 50 లక్షలతో కానూరు నుంచి నడుపల్లికోట వరకు 1.4 కి.మీ పొడవున నిర్మిస్తున్న రహదారి పనులను ఫిబ్రవరి 2వ తేదీ మంగళవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యత విషయంలో ఏమాత్రరాజీ పడవద్దని కాంట్రాక్టరుకు సూచించారు. కానూరు, నడిపల్లి, నడిపల్లికోట గ్రామ స్తుల చిరకాల కోరిక అయిన ఈ రహదారికి మోక్షం కలగటం పట్ల ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ వెంట భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భూహక్కుల పరిరక్షణకు రాజముద్రతో పాస్ పుస్తకాలు

మొదటిపేజి తరువాయి

పుస్తకాలు పంపిణీని రైతులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపణీపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. టైటిల్ డీడ్ యాక్టు తీసుకువచ్చి గత ప్రభుత్వం అధినేత ఫోటోను ముద్రించుకుని అందించారని ప్రజల్లో భూముల భద్రతలో పలు అనుమానాలు తలెత్తి ప్రభుత్వానికి వ్యతిరేక ఓటువేసి, కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.చిన్న గ్రామంలో 693 మంది పాసుపుస్తకాలు ఉండగా, సర్వేచేసిన తర్వాత తొలి విడగగా 436 మంది రైతులకు పంపిణీ చేస్తున్నామని, మిగిలినవి సాధ్యమైనంత త్వరగా అందజేస్తామని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.నూజివీడు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 1350 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 12 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప మనస్సుతో సాయం అందించారని తెలిపారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, తహశీల్దారు డి.ప్రశాంతి, ఇంచార్జి యంపిడివో బి.వసంతవాణీ ప్రసాదు,మండల వివిధ శాఖలు అధికారులు,గ్రామ సర్పంచి యన్.సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి యు.సాయికుమార్, సచివాలయ,రెవెన్యూ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 2047 వికాసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ కేంద్రబడ్జెట్ వల్లకలిగినప్రయోజనాల పైన మాట్లాడారు .ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత ఆర్థిక లోటును 4.4శాతం నుండి 4.3శాతంకి తగ్గించి దేశాన్ని పటిష్ట స్థితిలో నిలబెట్టారని, మౌలిక సదుపాయాల కల్పన కోసం 12.2 లక్షల కోట్ల క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ కేటాయించడం ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఏప్రిల్ 1 నుండి అమలులోకి రానున్న విబిజిరాంజి పథకానికి రూ.95 వేల కోట్లు, ప్రస్తుత ఎన్ఆర్జిఎస్ పనుల కోసం 30 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి మద్దతు ప్రకటించిందని మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు పూర్తికి భారీ నిధులు కేటాయింపులు చేశారన్నారు. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, బెంగళూరు–చెన్నై కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం వల్ల రాష్ట్ర నగరాల మధ్య కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 7 నగరాల్లో విశాఖపట్నాన్ని 'సిటీ ఎకనామిక్ రీజియన్'గా గుర్తించడం వల్ల రాబోయే ఐదేళ్లలో ఏడాదికి రూ.1000 కోట్ల చొప్పున మొత్తం రూ.5వేల కోట్లు విశాఖ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**– రేర్ ఎర్త్స్ కారిడార్ – చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ –** సెమీకండక్టర్ల తరహాలోనే అత్యంత కీలకమైన అరుదైన ఖనిజాల కోసం 'రేర్ ఎర్త్స్ పర్మినెంట్ మ్యాగ్నెట్' అభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారని కేంద్రమంత్రి అన్నారు. గత నవంబర్ 26న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో దేశ పరిశ్రమల భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్ తయారీని ప్రోత్సహించేందుకు 7, 280 కోట్ల భారీ ప్రోత్సాహక పథకానికి ఆమోదం లభించిందన్నారు.స్మార్ట్‌ఫోన్లు, ఈవీ వాహనాలు, రక్షణ పరికరాల తయారీలో వాడే రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్ దిగుమతికి చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, భారత్ స్వయం సమృద్ధి సాధించేలా ఈ నిర్ణయం ఉందని ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా ఈ బడ్జెట్ దేశాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అగ్రస్థానంలో నిలబెడుతుందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై టీడీపీ నేతల దాడి హేయమైన చర్య

**– వైస్సార్సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు వీరా మల్లికార్జునుడు**



**పోడూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ నాయకులు, మాజీ మంత్రి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు జోగి రమేష్ ఇంటిపై టీడీపీ నేతల దాడి అత్యంత హేయమైన చర్య అని వైస్సార్సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు వీరా మల్లికార్జునుడు అన్నారు. రావిపాడులో సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో టీడీపీ నేతల అరాచకాలకు హద్దు లేకుండా పోయిందని మండిపడ్డారు. అంబటి రాంబాబు ఇంటిపై దాడులు, ఇబ్రహీంపట్నంలలో ఉన్న జోగి రమేష్ ఇంటిపై టీడీపీ గూండాలు రాళ్లు,కర్రలతో దాడి చేసి విలువైన వస్తువులుకు నిప్పు పెట్టి ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు.

అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా,సుపరిపాలన అనే ట్యాగ్‌తో అధికారంలోకి వచ్చిన టీడీపీ పార్టీ చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు పూర్తి కాకుండానే ఒక్క సారే గూండా రాజ్యంగా ఎందుకు మార్చాలనుకున్నారో ప్రజలకు ముఖ్యంగా మా బీసీలకు అర్ధం కాక తలలు పట్టుకున్నామన్నారు.రాష్ట్ర మంత్రి లోకేష్ మీ దగ్గర నుంచి మా బీసీలకు సమాధానం కావాలన్నారు.

ఎందుకంటే తెలుగు దేశం పార్టీ బీసీల నుంచే పుట్టి పెరిగిందని ఆయన గుర్తుచేసారు.రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలే కారణం అని స్వర్గీయ నందమూరి తారక రామారావు తో పాటు చంద్రబాబు,మీరు పదే పదే ప్రతీ ఎన్నికల్లోను చెబుతుంటారని మరోసారి గుర్తుచేసారు. మరోవైపు రాష్ట్రంలో కాపు కులం ఓట్లు తోనే మేము ఎన్నికల్లో గెలుస్తున్నామని పదే పదే మీ ఇద్దరు కూడా పలు మీటింగ్ లో చెబుతుంటారు కదా అన్నారు.

గత ఎన్నికల్లో మా దగ్గర ఉన్న ఈ రెండు వర్గాల ఓట్లను మాయ మాటలు చెప్పి వారి ఓట్లు ను చీల్చి మీరు ఎన్నికల్లో గెలిసారన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులతో తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులతో పీజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రజలు ఈ కార్యక్రమంలో వారి వారి సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని వారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో మాధవరావు ఐసిడిఎస్ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రెహమాన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ



**కామవరపుకోట, మేజర్‌న్యూస్ :** సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తున్న ప్రతి రైతు పొలంలోనూ మట్టి నమూనాలు సేకరించాలని మండల వ్యవసాయ శాఖాధికారి డి.ముత్యాలరావు తెలిపారు. సోమవారం స్థానిక మహిళా సమాఖ్య సమావేశ ఆవరణలో మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి,ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణపై ఆయన ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలరావు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తున్న ప్రతి రైతు పొలంలోనూ మట్టి నమూనాలే సేకరించాలని.భూమికి పోషకాలు అందిస్తేనే మొక్కలకు అందుతుందన్నారు.దీంతో నాణ్యమైన,కలుషితం కాని దిగుబడులు సాధించవచ్చున్నారు. మండలంలో మొత్తం 1254 మట్టి నమూనాలు సేకరించేందుకు 16 రైతు సేవా కేంద్రాలలో ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది ,ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసిపూడిలో కోడి పందాలపై పోలీసుల దాడి



**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి మండలం కలిసి పూడి గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు ఉండి ఎస్సై మహమ్మద్ నశీరుల్లా కు రాబడిన సమాచారం మేరకు ఆయన తమ సిబ్బందితో కలిసి కోడిపందాల స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 6690 రూపాయల నగదు మరియు రెండు కోళ్లు రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ నశీరుల్లా తెలిపారు.

మండలంలో సాంఘిక కార్యక్రమాలు,జూద క్రీడలు నిర్వహించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**– పేకాట స్థావరంపై దాడి –**ఉండి మండలం ఉప్పులూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారు అనే సమాచారం ఉండి ఎస్సై మహమ్మద్ నశీరుల్లా రావడంతో ఆయన తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 4500 రూపాయల నగదు, 54 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ నశీరుల్లా తెలియజేశారు.

## 5న వాసవి పెనుగొండలో ఉద్యోగ దిక్సూచి జాబ్ మేళా




**– నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా సోమవారం ఉద్యోగ దిక్సూచి జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే వాసవి పెనుగొండ డా.కేవిస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నందు ఈ నెల 5వ తారీఖున ఉద్యోగ దిక్సూచి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ జాబ్ మేళాలో సుమారు 15కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ నందు https://naipunyam.ap.gov.in రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని,ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్ల నందు 86885 95244, 95020 24765 సంప్రదించాలని తెలిపారు.

ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.లోకమాన్,యంగ్ ప్రొఫెషనల్ కిషోర్ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై.దోసి రెడ్డి,డ్వామాపిడి డా.కెసిహెచ్ అప్పారావు, కలెక్టరేట్ ఏఓఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఈ రాళ్ళ రోడ్డు పై ప్రయాణం ప్రమాదమే



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని పాత పూచిరాల గ్రామానికి గతంలో నిర్మించిన రోడ్డు ప్రమాదం లా మారింది. 15 ఏళ్ల క్రితం నిర్మించిన తారు రోడ్డు రాళ్ళు రప్పలతో దర్శనమిస్తోంది.అప్పట్లో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ తారురోడ్డు అధ్వాన్నంగా మారి ప్రయాణికులకు ఇక్కట్లకు గురి చేస్తోంది.రోడ్డు మొత్తంగా 2 కిలో మీటర్ల మేర తారు లేకుండా రోడ్డు పై మెటల్ రాళ్లు పైకి వచ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బంది గా మారింది.మొనదేలిన రాళ్ళ వలన వాహనాల టైర్లు దెబ్బతింటున్నాయని వాహన చోదకులు చెబుతున్నారు.రాళ్ళ రోడ్డు పై చీకటి వేళలో ప్రయాణం కాలినడకన రాకపోకలు సాగించే వారికి సైతం ప్రమాదంగా మారింది. రాళ్ళ రోడ్డు పై ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురైన సంఘటన లు లేకపోలేదు. వేలేరుపాడు మండల కేంద్రానికి కలుపుకొని నిర్మించిన ఈ రోడ్డు మీదుగా ప్రజల రాకపోకలు అష్టకష్టంగా మారాయి.ఇకనైనా తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాతపూచిరాల గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## నేడు,రేపు సామూహిక ఎలుకల నివారణ : ఎఓ జ్యోషిలా



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని గ్రామాల్లో (వరి పంట సాగు చేయు) మంగళ, బుధవారాల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏ జ్యోషిలా తెలిపారు. మంగళవారం రైతులు వారి పొలాల చుట్టూ ఉన్న గట్లు పై ఎలుక బొరియలు గుర్తించి మరుసటి రోజు అనగా బుధవారం గ్రామ పంచాయతీ వారి భాగస్వామ్యంతో బ్రోమోడైయోలిన్ మందును నూకలు ఌ నూనె కల్పించి విషపు ఎరను పొందవలెనని ఆమె తెలిపారు. ఈ మందును వ్యవసాయ శాఖ ద్వారారైతులకు ఉచితంగా పంపిణీ చేయబడును కావున మండలం లో ప్రజాప్రతినిధులు, రైతులుఌ కౌలు రైతులు పాల్గొనాలని ఆమె కోరారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి



**ఉండి, మేజర్ న్యూస్:** నిరుపేద ప్రజలకు జీవనోపాధిగా మారిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి కొత్తగా ప్రవేశపెట్టిన జిరాంజీ పథకాన్ని ఉపసంహరించుకోవాని సిఐటియు నాయకులు కోరారు కేంద్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఉండి మండలంలోని ఉండి, ఎన్ ఆర్ పి అగ్రహారం, మహదేవపట్నం, పాందువ్వ, చెరుకువాడ, అర్ధమూరు, పాములపర్రు, కోలమూరు, యండగండి తదితర గ్రామ సచివాలయాల అధికారులకు వినతి పత్రాలను సిఐటియు నాయకులు అందజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులు కేటాయించిన రోజుల్లోనే 100 రోజుల పని దినాలకు ప్రభుత్వం 40 నుంచి 50 రోజుల మధ్యలో పని దినాలు కల్పించేదని అటువంటిది 60 శాతానికి తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతానికి పెంచితే ఉపాధి హామీ పనులు నిర్వీర్యం అవుతాయన్నారు.వినతి పత్రం అందించిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ ధనికొండ శ్రీనివాస్, నాయకులు చీరల శేషు,నిమ్మితి కిషోర్,రామకూరి వెంకటరత్నం, కొట్టాడ వెంకటేశ్వరరావు, కురిటి సోమేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాస్, పెల్లూరి సుబ్రహ్మణ్యం, కిలారి తవిటి నాయుడు తదితరులు ఉన్నారు.

# పెద్దపుల్లేరులో అఖండ అన్న సమారాధన.



ఉండి,మేజర్‌న్యూస్: ఉండి మండలం పెదపుల్లేరు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ అమ్మవారి 61వ వార్షికోత్సవంలో భాగంగా ఆలయం వద్ద సోమవారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీఐఐసీ చైర్మన్,టిడిపి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి సత్తెమ్మ అమ్మవారు అని ఈఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారని తెలిపారు. 61వ వార్షికోత్సవం సందర్భంగా గతవారం రోజుల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు తో పాటు కోలాటం, బాణసంచా కాల్పులుతదితర కార్యక్రమాలు నిర్వహించామని, అమ్మవారిని దర్శించుకునే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ కమిటీ తెలిపారు.

అనంతరం నిర్వహించిన అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు పదివేల మంది పైగా పరిసర గ్రామ భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారని వారుతెలిపారు.

ఈకార్యక్రమంలో కలిదిండి రామకృష్ణం రాజు (పెత్తందారి కృష్ణంరాజు), కలిదిండి కృష్ణానంద వర్మ, ఏఎంసీ చైర్మన్ కలిదిండి రామ కృష్ణంరాజు (శ్రీనుబాబు), సీసలి నీటి సంఘం అధ్యక్షులు నడింపల్లి సత్యనారాయణరాజు,రామచంద్రరాజు,కృష్ణంరాజు, సూర్యనారా యణ రాజు,భాస్కరరాజు,సీతారామ రాజు,మురళీ కృష్ణంరాజు, సత్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఏఎంసి అభివృద్ధికి కృషి

– వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు విజయ సునీతకు వినతి



చింతలపూడి /జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ, చింతలపూడి పరిధిలోని నాలుగు మండలాలు చింతలపూడి, జంగారెడ్డిగూడెం,కామవరపుకోట, లింగపాలెంల లోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, గుంటూరు ఎం. విజయ సునీతా దృష్టికి ఏఎంసి చైర్ పర్సన్ బీదరాల దుర్గాపార్వతి తీసుకువెళ్లారు. సోమవారం చైర్ పర్సన్ దుర్గా పార్వతి మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ బీదరాల మధుబాబు తో కలిసి ఏఎంసి పరిధిలోని సమస్యలు,మార్కెట్ యార్డ్ అభివృద్ధి, సౌకర్యాల కల్పన తదితర అభివృద్ధి పనులు గురించి వివరించారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డుల నందు షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం,4యార్డుల నందు గోదాముల రిపేర్లు చేయించుటకు,జంగారెడ్డిగూడెం సబ్ యార్డ్ నందు క్యాటిల్ మార్కెట్ నిర్మాణం, జంగారెడ్డిగూడెంలో రైతు బజారు నిర్మాణం, రైతాంగానికి అవసరమైన పుంత రోడ్లు,లింక్ రోడ్లు లేక పడుతున్న బాధలు గురించి వివరించారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కావలసిన అన్ని సౌకర్యములు సమకూర్చాలని,తదితర అంశాలను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ సునీతా దృష్టికి తీసుకువెళ్ళి, వినతి పత్రం సమర్పించారు. దీనిపై రాష్ట్ర డైరెక్టర్ సునీతా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి త్వరలోనే తీసుకువెళ్ళి, త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారని ఏఎంసి చైర్ పర్సన్ బీదరాల దుర్గాపార్వతి,మధు బాబు మేజర్ న్యూస్ ప్రతినిధికి తెలిపారు.

# ప్రేమ పెళ్లి పేరుతో మోసగించిన వ్యక్తికి 10 ఏళ్ల జైలు శిక్ష

ఏలూరు, మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో, ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి సోమిరెడ్డి హరిబాబు అనే వ్యక్తి పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు.

న్యాయమూర్తి ఆర్.వి.వి.ఎస్. మురళి కృష్ణ ముద్దాయికి 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఇంకా 2 నెలల సాధారణ జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. ప్రేమ, వివాహం పేరుతో మోసం చేసి, బాధితురాలిని బెదిరించిన ఘటనపై ఏలూరు 3 టౌన్ పోలీసులు సక్రమంగా దర్యాప్తు చేసి, బల మైన సాక్ష్యాలతో కోర్టులో కేసును ప్రవేశపెట్టారు.

ఈ కేసును విజయ వంతంగా నడిపిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ బృందం, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందినిజిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ అభినందించారు.

# వైసిపి పై కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకోవాలి





– ఎంఎల్‌సి వంకా రవీంద్ర,మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

టి.నరసాపురం మేజర్ న్యూస్ : వైసిపి పై ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, మాజీ శాసనసభ్యులు కఠారి అబ్బయ్య చౌదరి అన్నారు. స్థానిక ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో సోమవారం పోలవరం నియోజకవర్గం వైఎస్సార్ సిపి సంస్థాగత నిర్మాణ సమావేశం నియోజకవర్గం ఇన్ చార్జి తెల్లం బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి విచ్చేసిన వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోందని కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి నిరంకుశ పాలనకు చమరగీతం పాడాలని అన్నారు. తిరుపతి లడ్డూ లో కల్తీ లేదని సిట్ నిర్ధారించినా కూటమి మాత్రం అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. వైసిపి అధికారంలో కొన్ని తప్పిదాల వల్ల ఓటమి పాలయ్యిందన్నారు. పార్టీకి కార్యకర్తలే అండని రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా నిలబడాలి అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సరితా, మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధరావు, జెడ్పీటీసీ సభ్యులు సామంత పూడి సూరిబాబు, యూత్ అధ్యక్షులు వాసిరెడ్డి మధు, మండల కన్వీనర్ శ్రీనురాజు తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల అభిషేక్ బాబు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం, దేవరపల్లి సీతారామయ్య, నల్లూరి శ్రీనివాస్, తోపాటు అధిక సంఖ్యలో వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదు నూరుశాతం పూర్తిచేయాలి

– వ్యవసాయాధికారులకు జిల్లా కలెక్టర్ కెవెట్రిసెల్వి ఆదేశం



లింగపాలెం,మేజర్ న్యూస్: జిల్లాలో ఈ-పంట నమోదు నూరుశాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కెవెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో సోమవారం వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రైతులకు ఎరువుల పంపిణీ, సబ్సిడీ పై విత్తనాలు, పంట రుణాలు, పంట నష్ట పరిహారం అందించేందుకు, ధాన్యం సేకరణ, తదితర అంశాలలో ఈ-పంట నమోదై ఉండాలన్నారు. ఈ- పంట నమోదు, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిపించి ప్రతీ రైతు, భూమి, విస్తీర్ణం, సాగు చేసే పంట, తదితర వివరాలను ఈ – పంట యాప్‌లో నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది చేసున్న ఈ-పంట నమోదును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ-పంట నమోదుపై గ్రామంలోని రైతులను వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు, రెవిన్యూ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఫీజు చెల్లించిన మానూరు హెచ్ఎం ప్రసాద్





ఏలూరు రూరల్ ,మేజర్ న్యూస్: మానూరు గ్రామంలో వివిధ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి బాల బాలికలకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర.ప్రసాద్ 10 మందికి 150 రూపాయలు చొప్పున పరీక్ష ఫీజు చెల్లించారు. మానూరు విద్యార్థిని విద్యార్థులకే యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాగుపాడు హైస్కూల్లో పనిచేస్తున్న తల.సత్యనారాయణని న్యూ మోడల్ బెస్ట్ పేపర్స్ ఎస్ఎస్సి, సెవెన్ పేపర్స్ పాటర్న్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ ప్రచురించిన 10 పుస్తకాలను మానూరు పిల్లలకు కొన్ని ఆయన సహకారంతో శ్రీపద్మ హై స్కూలు, ఏలూరులో ఉన్న మార్నింగ్ స్టార్ కాన్వెంట్లో చదువుతున్న పిల్లలకు ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీపద్మ ప్రధానోపాధ్యాయులు ఎస్ మీనా కుమారి,సిస్టర్ సుపీరియర్ జానీ మేరీ,ఉపాధ్యాయులు ఐ.వి.ఆర్ విశ్వేశ్వరరావు,జిల్లా ఆడిట్ కమిటీ యూట్యూబ్ కన్వీనర్ బంటు మోహన్రావు,టి వెంకటేశ్వరరావు, దుర్గారావు పాల్గొన్నారు

## టి.నర్సాపురం మండలంలో 145 సెక్షన్ అమలు

– తహసిల్దార్ సాయిబాబు వెల్లడి

టీ నర్సాపురం మేజర్ న్యూస్: అల్లం చర్ల రాజుపాలెం గ్రామానికి సంబంధించి సర్వేనెంబర్ 226 లో 145 సెక్షన్(164) బిఎన్ఎస్ అనే సెక్షన్ ని జనవరి 28వ తేదీ నుంచి అమల్లో ఉన్నట్లు టీ నర్సాపురం తహసిల్దార్ సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తహసిల్దార్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ 226 సర్వే నెంబర్‌కు సంబంధించి ఇప్పటికే కోర్టు వివాదం లో ఉందని. అటు ఫారెస్ట్–ఇటు రెవెన్యూ కే కాక మరో కొంతమంది ఈ భూమిపై కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్లు కూడా తీసుకోవడం జరిగిందని మరి కొంతమందికి జమిందార్ పట్టా ఉందని తీసుకువచ్చారని ఇలా ఎవరికి వారే మాకు పట్టాలు ఉన్నాయి కొందరు. మరి కొంతమంది కోర్టు స్టే ఆర్డర్ ఉందని ఆ భూములకు ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారని విషయం తెలిసిన వెంటనే ఇటువంటి గొడవలు జరగకుండా ముందస్తు ఆ సర్వే నెంబర్ పై 145 విధించినట్లు తెలిపారు. ఎవరైనా కోర్టు ఆదేశాలు లేకుండా అధిగమించి ఈ సర్వే నెంబర్ గల భూముల్లోకి ప్రవేశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సెక్షన్ మరో ఆరు నెలల వరకు అమల్లో ఉంటుందని తెలియజేశారు.

# టీటీడీ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై భారీ ర్యాలీ






**నరసాపురం,మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ప్రసాదంలో వినియోగించిన నెయ్యిలో జరిగిన ఘోర కల్తీ కుంభకోణాన్ని తీవ్రంగా ఖండిస్తూసోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.శివాలయం నుంచి రాజగోపాల స్వామి ఆలయం వరకు జరిగిన ఈ ర్యాలీలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని, టిటిడి పవిత్రతను కాపాడాలని, నెయ్యి కల్తీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,టిడిపి పార్టీ ఇంచార్జ పొత్తూరి రామరాజు నాయకత్వం వహించారు. ర్యాలీ అనంతరం, గత ప్రభుత్వం చేసిన పాపాలను ప్రక్షాళించుటకు ప్రతీకగా రాజగోపాల స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.టిటిడి పవిత్రతపై జరిగిన ఈ దాడిని హిందూ సమాజం ఎప్పటికీ సహించదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు కార్యకర్తలు స్పష్టం చేశారు.

మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బాలం ప్రతాప్, సిరిగినీడి రాజ్యలక్ష్మి, పలువురు తెలుగుదేశం, బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీవ్ర విఘాతం కలిగిస్తున్న కూటమి ప్రభుత్వం

**- రాష్ట్రపతి పాలన ప్రకటించాలి : వైసిపి రాష్ట్ర బీసీ నేత గురుప్రసాద్**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో శాంతి భద్రతల కు కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఘాతం కలిగిస్తున్నదని,ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పాలన ప్రకటించి,ప్రజల్ని,ఆస్తుల్ని కాపాడాలని వైసిపి రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి చింతపల్లి గురుప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పొలమూరులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులపై, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దాడులు చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమేనని,అయితే కార్యకర్తల ముసుగులో పెట్రోలు బాంబులతో మాజీ మంత్రులు అంబటి రాంబాబు,జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేయడం, ధహనకాండ సృష్టించి చంపడానికి యత్నించడం ప్రజాస్వామ్యంలో సహించలేమన్నారు.తిరుపతి లడ్డూ విషయంలో జంతువుల కొవ్వు కలిసిందని బాధ్యతగా గల నాయకులు నోరు జారారని, తిరుపతి లడ్డూ అంటే ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిందని,అయితే పాలకపక్షం అనాలోచితంగా చేసిన రాజకీయ వ్యాఖ్యల వల్ల ఇప్పుడు భక్తుల్లో అనుమానం పెనుభూతంగా మారిందని, నోట్లో పెట్టుకుందామంటే ఏ కొవ్వు కలిసిందో అని సంతృప్తిగా తినలేని పరిస్థితిని, కలిగేలా పాలకపక్షమే సృష్టించిందన్నారు. శాంతిభద్రతల సమస్యను అధికారంలో ఉన్నవారే సృష్టించినప్పుడు రాష్ట్రపతి పాలన పెట్టాలని చింతపల్లి గురుప్రసాద్ కేంద్రాన్ని కోరారు.

## చిర్రి ట్రస్ట్ ద్వారా క్యాన్సర్ వ్యాధి చిన్నారికి సహాయం

**- అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు. బుట్టాయగూడెం మండలం ముద్దప్ప గూడెం గ్రామానికి చెందిన భీమరాజు కుమార్తె క్యాన్సర్ వ్యాధి బారిన పడింది.విషయం తెలుసుకున్న శాసన సభ్యులు చిర్రి బాలరాజు మానవత్వంతో తన చిర్రి చారి టబుల్ ట్రస్ట్ ద్వారా చిన్నారికి రూ.20 వేలు ఆర్థిక సహాయం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారికి మెరుగైన వైద్యం చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మెట్ట. బుచ్చి రాజు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్కవరంలో డోర్ సెన్సార్ మోగడంతో దొంగలు పరార్

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ఉన్న ఒక ఇంటి మొదటి అంతస్తు పై దొంగతనం చేయడానికి ముగ్గురు ప్రయత్నం చేశారు. ఈ ఇంటిలో ఇద్దరు నివాసం ఉంటున్నారు. దొంగలు ఇంట్లోకి ప్రవేశించే డోర్‌కు మనుషుల కదలికలను కనిపెట్టే సెన్సార్లు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో భారీ సౌండ్ తో సైరన్ మోగింది. దీంతో చుట్టుపక్కల వారు సంఘటన స్థలానికి చేరుకునే లోపే అక్కడి నుంచి ద్విచక్ర వాహనాలపై వచ్చిన దొంగలు పారిపోయారు.వారం రోజుల ముందు ఆ ఇంటి యజమాని సెన్సార్లు ఏర్పాటు చేసుకున్నారు.ఇందులో గొప్ప విషయం ఏంటంటే ఆ ఇంటి యజమాని డోర్ సెన్సార్ ఏర్పాటు చేయడం ఒక మంచి ఆలోచన అనే చుట్టుపక్కల వారు అభినందించారు.

# చిత్రకారుడు దివి సత్యన్‌ను అభినందించిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు, నర్సాపురం, మేజర్ న్యూస్ :** బాపు ఆర్ట్ అకాడమీ పాలకొల్లు ఆధ్వర్యంలో స్పాట్ ప్రముఖ చిత్రకారులుచే పెయింటింగ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో అనే అంశంతో కళాకారులు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్టిస్ట్ నరసాపురం వాస్తవ్యుడు దివి సత్యన్ జలవనరుల మంత్రిడాక్టర్ నిమ్మల రామానాయుడు చిత్రం స్పాట్‌లో వేసి ఆయన చేసిన అభివృద్ధి పోలవరం డ్యాం, టిట్కో ఇల్లు రోడ్లు రహదారులు వేసి రామానాయుడుకి అందజేశారు. రామానాయుడు దివి సత్యన్‌ని అభినందించారు. అలాగే వారు చిన్ననాటి మధుర స్మృతులు గుర్తు చేసుకున్నారు.వైజాగ్ యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు ఆయన ప్రెసిడెంట్ గా పోటీ చేసేటప్పుడు వైజాగ్ వెళ్లి బోర్డులో రాసిన దివి



సత్యన్ బ్యానర్స్ కూడా రాశారు ఆనాటి నుండి ఈనాటి వరకు రామానాయుడు కి దివి సత్యన్ కి స్నేహబంధం ఉన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వాపా బాపుఆర్ట్ అకాడమీ వారు .దివి. సత్యన్ ను ఘనంగా సన్మానం చేసి మెమొంటో బహూకరించారు. సంఘ సభ్యులు రాంకీ. కోసనా భాస్కర్. శ్రీవల్లి శ్రీను.జి యస్ యన్, నక్క వెంకటేశ్వరరావు. చెల్లుబోయిన రాము. వాకలపూడి రవికుమార్. దంపన పోయిన రాజశేఖర్ సభాధ్యక్షులు కొమ్ముల మురళీకృష్ణ.జి యస్ యన్ రవి. వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన కళాకారులు హైదరాబాద్ నుంచి వచ్చిన చిత్రకారుడు కడలి సురేష్ కి ఘన సన్మానం చేశారు.డి యన్ ఆర్ రవి,తోట శ్రీను గాడి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** కనక మహాలక్ష్మి అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని, ప్రతి కుటుంబం ప్రగతి సాధించాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. స్థానిక సత్యవతి నగర్ లో కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవంలో సోమవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. వచ్చే నెలలో బలుసులమ్మ జాతర వైభవంగా జరుగుతుందని ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ళ గోపికృష్ణ, పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర దిశగా అడుగులు

**- ఇన్చార్జి డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు**



**చాట్రాయి, మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నట్లు ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు తెలిపారు. మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీల నందు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించే దిశగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. సోమవారం పలు గ్రామాలలో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ,జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో పూర్తిస్థాయిలో నిర్వహణలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలో చెత్త రిక్షాలకు మరమ్మత్తులు చేపట్టి, అన్ని పంచాయతీల పరిధిలో క్లాప్ మిత్రాలను నియమించి తడి చెత్త పొడి చెత్త ప్రతి ఇంటి నుండి వేరువేరుగా సేకరిస్తామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం,అంతేకాకుండా స్వయం సహాయక సంఘాలు మరియు ఉపాధి హామీ సిబ్బంది ద్వారా ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన కల్పించడం జరుగుతుందని ఇన్చార్జి డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు తెలిపారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

**- మీడియా సమావేశంలో వెల్లడించిన డిఎస్పి శ్రీవేద**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** గత నెల 26న ఒక యువకుడు కనిపించడం లేదని పాలకొల్లు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు పై పాలకొల్లు సర్కిల్ పోలీసులు విచారణ చేసి పోడూరు మండలం జిన్నూరుకు చెందిన ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు నరసాపురం డిఎస్పి డాక్టర్ శ్రీవేద చెప్పారు. సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. గత నెల 30న జిన్నూరుకు చెందిన ముప్పర్తి జైసోల్ శవం దొరికిందని చెప్పారు.గత నెల 25న జిన్నూరుకు చెందిన ముగ్గురు స్నేహితులు విరివిగా మద్యం సేవించారని, వీరి మధ్య జరిగిన ఘర్షణలో మృతుడు వీరిని కొట్టాడని నెపంతో 26 రాత్రి చించినాడ గోదావరిలో మృతుని తోసేసినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తిగా విచారించి, టెక్నికల్,సిసిటీవీల సాక్ష్యం మేరకు జిన్నూరుకు చెందిన జక్కంపూడి నాగసాయి కిషోర్ తంగెళ్ల వెంకటేశ్వర్రావులను సోమవారం అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ముద్దాయిలను ఈరోజు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని చెప్పారు.ఈ కేసులో పురోగతి సాధించిన సిఐ కె.రజిని కుమార్,పట్టణ ఎస్ఐ పృధ్వీ,కానిస్టేబుల్ లను ఆమె అభినందించారు.

# లడ్డూ కల్తీ ఘటనకు ప్రాయశ్చిత్తంగా ఎమ్మెల్యే ధర్మరాజు పూజలు



నిడమర్రు,మేజర్ న్యూస్: టీటీడీ లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై సిట్ దర్యాప్తులో వెలుగుచూసిన నిజాలను ప్రెస్ మీట్ నిర్వహించి వివరించిన ఎమ్మెల్యే ధర్మరాజు టీటీడీ లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకం – కోట్లాది భక్తుల మనోభావాలకు వైసీపీ తీవ్ర ద్రోహం అని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది భక్తుల మనోభావాలను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నిడమర్రు గ్రామంలో వెలసిన శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ధర్మరాజు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం బయట ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019–2024 మధ్య కాలంలో గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో ముమ్మాటికీ కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ అధికారులు నిర్ధారించారని తెలిపారు. సిట్ దర్యాప్తు, ఛార్జ్‌షీట్ల ద్వారా నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసినట్లు బట్టబయలైందన్నారు. ఈ విషయంలో వైసీపీ నేతలు భక్తులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్ల లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తులకు పంపిణీ చేయడం ద్వారా హిందూ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన మహా పాపం చోటుచేసుకుందని ఎమ్మెల్యే ధర్మరాజు వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు ప్రాయశ్చిత్తంగా నేడు నిడమర్రు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన దూషణలు సామాన్య ప్రజలు సైతం అసహ్యించుకునే స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జనసేన టిడిపి బిజెపి అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,గ్రామ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,వీర మహిళలు తెలుగు మహిళలు వెంకటేశ్వర స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎంపీటీసీ నాలి శ్రీనివాస్



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉద్యోగాలపైన ఆధారపడకుండా స్వశక్తితో వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని సాయిల శ్రీనివాస్ యాదవ్,వారి కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం అందించాలని పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం లక్ష్మీ థియేటర్ పక్కన ఫ్యామిలీ కే ఎఫ్ సి రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎంపీటీసీ నాలి శ్రీ శ్రీనివాస్ యాదవ్ నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు చిన్నారావు, ఎఎంసి డైరెక్టర్ జమ్మి కృష్ణ, ఐసర్ ట్రాక్టర్ షోరూం ఓనర్ రాజు, నియోజకవర్గం యాదవ్ సంఘం కార్యదర్శి దాము, కె రవీంద్ర, టిడిపి జీలుగుమిల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట బాలరాజు, జీలుగుమిల్లి యాదవ్ సంఘం సెక్రటరీ ములకాల సుబ్బారావు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే రెస్టారెంట్ ఓనర్ అయిన సాయిల శ్రీనివాస్ యాదవ్ ,వారి కుటుంబ సభ్యులు

## పుట్లగట్ల గూడెంకు సేవలు అందించిన వామిశెట్టి కృష్ణారావు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : మండలంలోని పుట్లగట్లగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి మాజీ సర్పంచ్ వామిశెట్టి కృష్ణారావు ఎంతో సేవలు అందించారని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు అన్నారు. స్వర్గీయ కృష్ణారావు దశి దిన కార్యక్రమం సోమవారం పుట్ల గట్ల గూడెంలో జరిగింది. కృష్ణారావు కుమారుడు వైసీపీ మండల మాజీ అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు,కుటుంబ సభ్యులను గురునాధరావు పరామర్శించారు. వీరితో పాటు పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కూడా పాల్గొన్నారు. వివిధ పార్టీల కు చెందిన పలువురు నాయకులు కృష్ణారావు మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి



బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్.. ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పిఎంఎఫ్ ఎంఈ,పి యంఈజిపి స్కీములు ఎంతగానో ఉపయోగపడతాయని ఏపీడి రాజబాబు, మండల ఏపీఎం పద్మావతి తెలిపారు. స్థానిక మండల మండల సమైక్య కార్యాలయంలో సీడ్ క్యాపిటల్ వినియోగము ప్రెన్యూర్లుగాఎదగడంపై లబ్ధిదారులకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు, ఏపీఎం పద్మావతి మాట్లాడుతూ సామాన్య మానవులు ఎంటర్ ప్రెన్యూర్ గా ఎదగడానికి ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. స్వయం ఉపాధి కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే మహిళలు ఇటువంటిఅవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్కి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెఆర్ పి ఎస్ సికిల్ హబ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సీసీలు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## టిడిపి నాయకుడు యాలాద్రి మృతి



చాట్రాయి, మేజర్ న్యూస్, మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు తాళ్లూరి యాలాద్రి (38) గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. చనుబండ పి ఏ సి ఎస్ ఛైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు యాలాద్రి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకుడ్ని కోల్పోయిందని యాలాద్రి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. గ్రామ సర్పంచ్ చిమటపోయిన పుల్లారావు, పలువురు టిడిపి నాయకులు నివాళులర్పించారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేత



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కు చింతలపూడిలోని వారి క్యాంపు కార్యాలయంలో సోమవారం శ్రీ కాళహస్తి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక ను దేవస్థానం పాలకమండలి సభ్యులు కొప్పెర్ల నాగరాజు,నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పాక వీర వెంకట సత్యనారాయణ, ఏలూరు జిల్లా పార్లమెంట్ సాధికారిక సభ్యులు కొప్పాక వీర వెంకట సత్య నారాయణ,నియోజకవర్గ నారా లోకేష్ యోజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు మల్లేశ్వరరావు కలిసి అందజేశారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు పలు పోటీలు



భీమడోలు ,మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని భీమడోలు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలు, సదస్సులు ఓటు విలువ పట్ల వారికి అవగాహన పెంచాయని,భీమడోలు తహశీల్దార్ బి.రమాదేవి తెలిపారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తహసిల్దార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భీమడోలు హైస్కూల్ వేదికగా రంగోలి పోటీలు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దీనితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులుగా జామెంట్రీ బాక్స్ లను తహశీల్దార్ ఇతర అతిథుల ద్వారా అందజేసారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ, విద్యార్థులు తాము తెలుసుకొన్న ఓటు హక్కు విలువ గురించి ఇతరులకు తెలియజేయాలని, వారికి అవగాహన కల్పించాలని, స్వచ్ఛంద ప్రచారకర్తలుగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్. కార్యాలయ పర్యవేక్షకులు సుధాకర్, ఆర్ఐ జగన్నాథం, గ్రామ రెవెన్యూ అధికారులు వినయ్ ,ప్రతాప్, భీమడోలు హై స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు అహమ్మద్ పాల్గొన్నారు.

# 12న జరగనున్న సార్వత్రిక సమ్మె జయప్రదం చెయ్యాలి



పెదవేగి,మేజర్ న్యూస్: మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్ వీడి ప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పెదవేగి మార్కెట్ యార్డ్ వద్ద సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు చేస్తూ చట్టం చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పి.ప్రసాద్, నాయకులు సుబ్బారావు, రమేష్, రామకృష్ణ, శ్రీను, నాగరాజు, దుర్గారావు లు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్ వీడి ప్రసాద్ పిలుపునిచ్చారు.

కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పెదవేగి మార్కెట్ యార్డ్ వద్ద సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పి.ప్రసాద్, నాయకులు సుబ్బారావు, రమేష్, రామకృష్ణ, శ్రీను, నాగరాజు, దుర్గారావు లు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్ర స్వామి వారి రథోత్సవం





కామవరపుకోట, మేజర్ న్యూస్ ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. పాంచాహ్నిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం స్థానిక సౌతన సెంటర్లో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం శ్రీ భద్రకాళీ సహిత వీరభద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమం జరిగింది. సౌత్ నా సెంటర్ నుండి పాతూరు రోడ్డు, చింతలపూడి రోడ్డు, మెయిన్ రోడ్, దుర్గా మహల్ సెంటర్ ల మీదగా రథం గుడి వరకు వేద పండితుల ఆశీర్వచనం, మంగళ వాయిద్యాల నడుమ రథోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చక స్వాములు మేడూరు సత్యంబాబు ఆధ్వర్యంలో పలుచోట్ల వీరభద్రుని శరభ చెప్పారు. రథం ముందు ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బేతాళ నృత్యములు, కోలాట కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించాయి. భక్తులు అధిక సంఖ్యలో రథం లాగారు. వీరభద్ర స్వామివారికి నైవేద్యములు పూలు పళ్ళు సమర్పించారు . డిజె సౌండ్ సిస్టం వద్ద యువకులు ఉత్సాహంతో గంతులు వేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం భారీ గేట్లు ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేశారు. జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్ నేతృత్వంలో, తడికలపూడి ఎస్సై చెన్నారావు రక్షణ చర్యలు చేపట్టారు.

## శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి.చంటి




దెందులూరు, మేజర్ న్యూస్: దెందులూరు మండలం, గాలయగూడెం గ్రామం నందు జరుగుచున్న శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి సంబరాలలో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ మనుమలు కవల పిల్లలకు పూజలు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ బాబు,ఉపాసన దంపతులకు అపోలో హాస్పిటల్ లో పండంటి కావల పిల్లలు పుట్టిన సందర్భంగా జంగారెడ్డిగూడెం 4వ వార్డు ఇందిరా నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధి, స్థానిక హై స్కూల్ దగ్గర గల శివాలయంలో సోమవారం చిరంజీవి యువత,రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి. మెగా అభిమానులు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. వచ్చిన భక్తులకు మెగా అభిమానులకు స్వీట్స్ పంచిపెట్టారు తమ అభిమానం హీరోకి కవల పిల్లలు కొనిదల ఫ్యామిలీకి యువరాజు రావటం చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు అలాగే రామ్ చరణ్ అభిమాని దేవులపల్లి కి చెందిన సురేష్ జన్మదిన పురస్కరించుకొని ఇందిరానగర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిరంజీవి బ్లడ్ బ్యాంక్ అధ్యక్షులు కౌన్సిలర్ వలవల తాతాజీ,చింతలపూడి నియోజకవర్గ పట్టణ అధ్యక్షులు ఉక్కుర్తి సీతారాం పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలకు దూరం చేసే కేంద్ర బడ్జెట్



ఏలూరు, మేజర్ న్యూస్: లోక్ సభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి తొమ్మిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీకి కేవలం 96వేల కోట్లు కేటాయించడం ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలకు దూరం చేయడమేనని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత భారత్ జిరాంజీ పథకాన్ని తీసుకురావడం ద్వారా సంవత్సరానికి 100 రోజులకు బదులు 125 రోజులు పనులు కల్పిస్తామని ఆర్భాటంగా చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఆర్భాటం లేదని ఆయన అన్నారు.

2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, గ్రామీణ పేదలకు అన్యాయం చేయుటకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు.

కార్పొరేట్లపై ఉన్న మక్కువ గ్రామీణ పేదల మీద, సామాన్యుల మీద లేదని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు.

# సచివాలయ ఉద్యోగిపై హోటల్ యజమాని దాడి







– మున్సిపల్ కమిషనర్ పార్థసారధి వెల్లడి

పాలకొల్లు, మేజర్ న్యూస్: పట్టణంలో మున్సిపల్ – 2 సచివాలయ ఉద్యోగి పై హోటల్ యజమాని చేయి చేసుకుని గాయపరచినట్లు మున్సిపల్ కమిషనర్ పార్థసారధి చెప్పారు.

సచివాల ఉద్యోగి షకీలా వ్యాపార పన్ను నిమిత్తం ధనలక్ష్మి క్యాంటీన్ వద్దకు వెళ్లి అడుగగా ఆమెపై హోటల్ యజమాని దురుసుగా ప్రవర్తించి వాగ్వివాదానికి దిగి తనను కొట్టారని ఆరోపించారు

చరవాణి ద్వారా కమిషనంకి ఈ విషయాన్ని తెలియ చేయగా కమిషనర్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ సచివాల ఉద్యోగులు కలిపి కాఫీ హోటల్లో ఉన్న సామాగ్రిని సిబ్బందితో ట్రాక్టర్పై మున్సిపల్ కార్యాలయానికి తరలించారు, సచివాలయ ఉద్యోగి షకీలా హోటల్ యజమానిపై పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారు, ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం తరలించారు, కేసును పట్టణ సిఐ కె రజిని కుమార్, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, ఎన్జీవోస్ నాయకులు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు,

## పెద్ద గోపురంలో సప్త ప్రదక్షణలు



పాలకొల్లు ,మేజర్ న్యూస్: పట్టణంలో వేంచేసి యున్న శ్రీక్షీరారామలింగేశ్వర స్వామి వారిదేవస్థానం నందు సోమవారం మారేడు దళములతో 7 ప్రదక్షణములు భక్తులు చేశారు. ఈ ప్రదక్షణలలో సుమారుగా 300 మంది పాల్గొన్నారు.వీరికి శ్రీ స్వామి వారి దర్శనము వెళ్ళుటకు క్యూ లైన్స్ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు ,సూపరింటెండెంట్ పి.వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు మేలు చేసే కేంద్ర బడ్జెట్



ఏలూరు, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు మేలు చేసేదిగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ రంగానికి, నీటి ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపుల్లో సముచిత స్థానం లేదని ఆయన తెలిపారు. రైతులు సామాజిక రంగాలపై బడ్జెట్ కేటాయింపుల్లో చిన్న చూపు చూశారని చైతన్య అన్నారు. విభజన ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన పోలవరం ప్రాజెక్టు కు, ప్రాజెక్టుకు త్యాగాలు చేసిన నిర్వాసితులకు చెల్లించవలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి నిధులు కేటాయింపు సక్రమంగా లేదన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్లో వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలఅభివృద్ధికి సంబంధించి ఎటువంటి కేటాయింపులు లేవని కృష్ణ చైతన్య విమర్శించారు. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగితే, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి పార్టీ మంచి బడ్జెట్ అని కితాబు ఇవ్వటం రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని మోసం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆర్సిఎం సంస్థ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే చింతమనేని





దెందులూరు, మేజర్ న్యూస్ : దెందులూరు గ్రామంలో జరిగిన శుద్ధికరణ మాత దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ దెందులూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ని ప్రత్యేకంగా దీవిస్తూ రోమన్ కతోలిక పీఠం ఏలూరు బిషప్ జయరావ్ పొలిమేర ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో ఇంత సుందరమైన ప్రార్థన మందిరం నిర్మించడం, దాన్ని కూడా బిషప్ జయరావు పొలిమేర వారి అమృత హస్తాలతో ప్రారంభించడం ఎంతో అభినందనీయం అని, ఆర్సిఎం సంస్థలు ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఉండడం ఎంతో అభినందనీయమని,వారి సేవలు మరింతగా కొనసాగాలని ఆశిస్తున్నట్లు తన సహాయ సహకారాలు అన్ని విధాల అందిస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శుద్ధీకరణ మాత విచారణ గురువు ఫాదర్ అమ్మన రాజుతో పాటు పలువురు గురువులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

వికార్ జనరల్ ఫాదర్ పీబాల, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ టి.ఇమ్మానుయేలు తదితర ఫాదర్లు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్,రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి





**– అధికారులు సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలి**

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**

**భీమవరం,మేజర్న్యూస్ :** కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,జిల్లా స్వర్ణ గ్రామం,స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీ.డి డాక్టర్ కె.సిహెచ్ అప్పారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వర రావు,జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ముందుగా పీజీ ఆర్ఎస్లో అర్జీదారులు అందించే దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను, రెవిన్యూ క్లినిక్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అర్జీదారుల దరఖాస్తుల నమోదు, పరిష్కార చర్యలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జాయింట్ కలెక్టర్ తో కలిసి స్వయంగా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ సమస్యలపై ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవాలనితహసీల్దార్లను ఆదేశించారు. పిజిఆర్ఎస్లో 260 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్లో 66 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అర్జీలలో కొన్ని –** మొగల్తూరు మండలం సేరేపాలెం గ్రామానికి చెందిన తణుకుల నాగదుర్గ అర్జీ సమర్పిస్తూ, తన భర్త కరోనా సమయంలో మరణించారని అప్పటినుండి తన అత్తగారు మానసికంగా వేధించడమే కాకుండా ఇంట్లో ఉండడం లేదని, తనకు ముగ్గురు ఆడపిల్లలని, దయచేసి ఆ ఇంటిలోఉండేవిధంగాను, జీవనాధారం కల్పించాలని కోరారు. వీరవాసరం మండలం, కొణితివాడ గ్రామానికి చెందిన సిహెచ్. రాము అర్జీ సమర్పిస్తూ, తనకు 87శాతం వికలాంగత్వంతో సదరం ద్వారా సర్టిఫికెట్ జారీ కాబడిందని, కావున తనకు వికలాంగ పింఛను మంజూరు చేయాలని కోరారు.తాడేపల్లిగూడెం మండలం, కడకట్ల గ్రామానికి చెందిన బందుల సూరమ్మ అర్జీ సమర్థిస్తూ తనకు నలుగురు కొడుకులని, ఆస్తి రాయించుకున్న తదుపరి తనకు ఆశ్రయం, భోజనం పెట్టడం లేదని తనకు న్యాయం చేయాలని కోరారు.తాడేపల్లిగూడెం మండలం, నందమూరి గ్రామానికి చెందిన కట్ట మంగతాయారు అర్జీ సమర్పిస్తూ, గత ప్రభుత్వంలో రీ సర్వే నందు ఫారం 1బి నందు ఇనాం భూములుగా నమోదయిందని మా భూమిని నా పేరున ఆన్లైన్ చేయాలని కోరారు.భీమవరం 6వ వార్డుకు చెందిన ఉయ్యూరు నాగలక్ష్మి తాను అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు టిట్కో గృహ సముదాయంలో ఫ్లాట్ కేటాయించారని, రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందని, ప్రస్తుతం అదే ఫ్లాట్ వేరే వాళ్ల నివసిస్తున్నారన్నారు. ఫ్లాట్ ఖాళీ చేయమంటే ఖాళీ చేయడం లేదని, దయచేసి తమ ఫ్లాట్ తమకు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన ఆదుర్తి మల్లికార్జునరావు అర్జీ సమర్పిస్తూ,గ్రామంలో తనకు 24 సెంట్లు భూమి ఉందని, సర్వేయర్లు తనకు రెండు రిపోర్ట్ లు ఇచ్చారని, ఏది వాస్తవమో నిర్ధారణ కాలేదన్నారు.పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదన్నారు.దయచేసి మా భూమికి హద్దులు నిర్ణయించి తమ భూమిని తమకు ఇప్పించాలని కోరారు.ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామానికి చెందిన పువ్వాడ విజయ్ కుమారి గతంలో తనకు కళాకారుల పెన్షన్ వచ్చేదని, ప్రస్తుతం నిలిపివేయడం జరిగిందని, తిరిగి కళాకారులకు పింఛను ఇప్పించాలని వినత పత్రం సమర్పించారు. ఈ సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి రూ.2 కోట్లు కాజేశాడంటూ బాధితుల నిరసన



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం పట్టణంలోని 18వ వార్డు తాళముదునూరుపాడు గ్రామానికి చెందిన దాసరి గంగయ్య కొడుకు దాసరి దుర్గాప్రసాద్ నమ్మించి మోసగించి పరారయ్యాడని పలువురు ఆందోళన చేశారు.ఇరుగుపొరుగు వారి వద్ద సచివాలయ వాలంటీర్గా పనిచేస్తూ నమ్మకంతో సుమారు 2కోట్ల రూపాయలు అప్పు తీసుకొని పరారయ్యారని నిందితులు ఇంటి ముందు టెంట్ వేసి ధర్నా చేశారు.న్యాయబద్ధంగా తమకు రావలసిన సొమ్ములు ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు

# మక్కినవారిగూడెం - జీలుగుమిల్లి రహదారి పనులకు శంకుస్థాపన



**– భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**టి.నర్సాపురం మేజర్ న్యూస్:** మక్కినవారిగూడెం నుండి జీలుగుమిల్లి మూడున్నర కిలోమీటర్లు మూడు కోట్ల రూపాయలతో పంచాయతీరాజ్ రోడ్డు నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముందుగా మక్కినవారిగూడెంలోని శివాలయాన్ని సందర్శించారు. ఆయన కు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తుల సంక్షేమం కోరుతూ మొక్కులు చెల్లించారు. అనంతరం శివాలయం వద్ద నుండే రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు, సిహెచ్ నవీన్ బాబు,పాలేటి సత్తిబాబు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు, పిన్నమనేని మధుసూదన,పిఎస్ పవన్ కుమార్, బంతు సత్యనారాయణ,ఆచంట సూర్యనారాయణ, మాలంపాటి హరిబాబు, తోపాటు మండల కూటమి నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# 77 వేల 500 మందికి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** "మీ భూమి – – మీ హక్కు" కార్యక్రమం ద్వారా జిల్లాలో 77 వేల 500 రాజముద్ర తో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు.లింగపాలెం మండలం గణపావారిగూడెం గ్రామంలో శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ తో కలిసి సోమవారం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రీ సర్వే అనంతరం సవరించిన భూ వివరాలు,క్యూఆర్ కోడ్,రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా రైతులకు వారి భూమిపై వారికి స్పష్టమైన హక్కులు కల్పిస్తున్నామని,కోడ్ను స్కాన్ చేయగానే సర్వే నంబర్లు, విస్తీర్ణం, పట్టాదారు పేరు తదితర భూ వివరాలు డిజిటల్ రూపంలో కనిపిస్తాయని,దీనివల్ల రైతులకు తమ భూమి సమాచారం మరింత సులభంగా అందుబాటులో ఉంటుందన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమం ద్వారా .రీ–సర్వే అనంతరంరాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. రెండవ విడతలో ఈనెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకుక్ ఎంపిక చేసిన గ్రామాలలో పట్టాదారు పాస్బుక్కులు పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేసారు.నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహసీల్దార్ నజీముల్లాషా, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు, రెవిన్యూ అధికారులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## తణుకులో ఏసీబీ మెరుపు దాడి

# : ఏసీబీకు చిక్కిన హెడ్ కానిస్టేబుల్



**తణుకు,మేజర్ న్యూస్;** పట్టణ పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. చీటింగ్ కేసు వ్యవహారంలో లంచం డిమాండ్ చేసిన హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు రూ. 5,వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు.కేసు పరిష్కారం పేరుతో బాధితుడిని భయపెట్టి మొత్తం రూ. 25వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం.ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతోమెరుపు దాడి చేసి, లంచం స్వీకరిస్తున్న సమయంలో సుబ్బారావును రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. ప్రస్తుతం సుబ్బారావును ఏసీబీ అధికారులు విచారిస్తూ, కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం పట్ల నిరసన



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మండలంలో ఆధార్ సేవలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా సకాలంలో ప్రారంభం కాకుండా అస్తవ్యస్తంగా మారాయని పలువురు విమర్శలు చేస్తున్నారు. పలుచోట్ల క్యాంపులుగా ఆధార్ సెంటర్లు నిర్వహించాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలు అమలుకాకపోవడం పట్ల ఆయా ప్రాంతాల్లో స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం ప్రారంభించాల్సిన ఆధార్ క్యాంపులు మధ్యాహ్నం దాటినా ప్రారంభం కాకపోవడం స్థానిక సిబ్బంది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని వారు అంటున్నారు. కేంద్రాలకు సిబ్బంది సమయానికి హాజరుకాకపోవడం, దీనిపై సంబంధిత శాఖ పర్యవేక్షణ లోపించడంతోఆధార్ నమోదు కోసం వచ్చిన వారు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడి, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ విధానం మారి, కేంద్రాలు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.